

రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు:జాతీయ రహదారి భద్రత మహోత్సవాల2025లో భాగంగా ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా శాఖ అధికారులు నిర్వహించిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది, కాలేజీ బస్సుల డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు, భద్రతపై విశదీకరణ అందించారు.రహదారి భద్రత మన అందరి బాధ్యత" అనే అంశంతో జరిగిన కార్యక్రమానికి ఆర్‌టీఓ టి.వి.ఎన్. నాగలక్ష్మి,మోటార్ వాహన ఇన్స్పెక్టర్ జె. అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఆర్‌టీఓ నాగలక్ష్మి హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మొబైల్‌తో డ్రైవింగ్ నిషేధం, 18 ఏళ్ల పూర్తయ్యాకే వాహనం నడపాలన్న చట్టం వంటి కీలక అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ రహదారి భద్రతపై ఆర్‌టీఏ అందించిన మార్గదర్శకాలు విద్యార్థులకు మాత్రమే కాకుండా కాలేజీ రవాణా వ్యవస్థకు కూడా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమం నిర్వహణకు సహకరించిన కరస్పాండెంట్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆర్‌టీఏ అధికారులను కాలేజీ తరపున సన్మానించారు. కార్యక్రమంలో ఫస్ట్ ఇయర్ హెచ్‌ఓడీ డాక్టర్ సురియా షిహాబ్, డాక్టర్ మీరా షరీఫ్, డాక్టర్ జి. ప్రసాద్, శైలజలతో పాటు కందుకూరు ఆర్‌టిఏ శాఖ సిబ్బంది, అధ్యాపకులు, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌టిఒ

మేయర్ పీఠం "దేవరకొండ" కేనా..!

నెల్లూరుకార్పొరేషన్ రాజకీయ వాడివేడీగా సాగుతోంది...మేయర్ పొట్లూరు స్రవంతిపై అవిశ్వాస నోటీసులు ఇచ్చిన తరువాత రాజకీయ వేడి మరింత రాజుకుంది..గిరిజన ప్రజాప్రతినిధిపై టిడిపి నేతలు అక్కస్సు కక్కుతున్నారని అందరూ భావిస్తోన్న తరుణంలో మేయర్ భర్త జయవర్ధన్ కోటంరెడ్డి సోదరులపై చేస్తున్న వ్యక్తిగత విమర్శలతో సానుభూతి కాస్త తగ్గినట్లు కనిపిస్తోంది.. ఈ నేపథ్యంలో కొత్త మేయర్ ఎంపిక విషయంలో ఆసక్తికర చర్చసాగుతోంది..నాలుగు సంవత్సరాల క్రితం ఉన్న నెల్లూరు కార్పొరేషన్ రాజకీయాలు నేడు పూర్తిగా భిన్నంగా తయారయ్యాయి..53వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సుజాతకు మేయర్ పీటం దక్కేలా కనిపిస్తోంది...కలెక్టర్ సెలవు నుంచి వచ్చాక డిసెంబర్‌లో అవిశ్వాసతీర్మానం పెట్టనున్నారు. కొద్ది రోజులు మేయర్‌గా డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌కు అవకాశం దక్కనుంది. ఈ నేపథ్యంలో ఎక్కడా పాలనా పరంగా ఇబ్బందులు రాకుండా కమిషనర్ నందన్ చర్యలు తీసుకుంటున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజకీయాల్లో గిరిజనులు, దళితులకు రిజర్వేషన్ల ద్వార అవకాశాలు వస్తున్నా వాటిని నిలుపు కోలేకపోతున్నారు. పాలపక్షం తమకు అనుకూలమైన వ్యక్తులకు రాజ్యాంగ పదవులు కట్టపెడుతున్నారు. . 2021 నవంబర్ 24న నెల్లూరు కార్పొరేషన్ మేయర్ ఎన్నికల జరిగిన విషయం తెలిసిందే. నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి సన్నిహితులుగా ఉన్న జయవర్ధన్ సతీమణి స్రవంతికి మేయర్ పదవి దక్కింది. వైసిపి కార్పొరేషన్‌లోని 54 డివిజన్లకు పార్టీ గెలుచుకుంది. పోటీ ఉన్నప్పటికీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన నమ్మిన బంటుగా ఉన్న జయవర్ధన్ కుటుంబానికి అవకాశం కల్పించారు.. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో స్రవంతి అనేక రాజకీయ తప్పి దాలు చేసింది. గెలిచిన వైసిపిని వీడి, అటు, ఇటు అడుగులేసింది. ఇప్పుడు వైసిపి, టిడిపికి కాకుండా పోయింది..ఇందుకు అనేక రాజకీయ కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం స్రవంతిని విమర్శించే నాయకులకు ఎవరికీ ఆ అర్హత లేదు. అందరూ కార్పొరేటర్లు, నేతలు గెలిచిన పార్టీని వదిలి అటు, ఇటు పరుగులు తీశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి పి. నారాయణను కలిసి తాను టిడిపిలోకి వస్తానని చెప్పినా అది కార్యరూపం దాల్చలేదు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆశీస్సులు లేకుండా ఆమె మళ్లీ టిడిపికి వచ్చే అవకాశం లేకుండా పోయింది. వైసిపి నేతలు ఆమెను నమ్మలేదు. తాను వైసిపిలోకి వస్తానని చెప్పినా ఇప్పుడు అవసరం లేదంటూ నేతలు తేల్చి చెప్పారు. రాజకీయ అవగాహన లేకపోవడంతో స్రవంతి మేయర్ పదవిని కోల్పోవాల్సి వచ్చింది..

డిసెంబర్‌లో అవిశ్వాన తీర్మానం..!

మేయర్ స్రవంతిపై డిసెంబర్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా సెలవుపై వెళ్లారు. ఆయన డిసెంబర్ 2న విధుల్లోకి రానున్నారు. కార్పొరేషన్ సమావేశం ఏర్పాటు చేసి, మేయర్‌ను తొలగించనున్నారు. ఆందుకోసం టిడిపికి కావాల్సిన 40 మంది సభ్యుల మద్దతు లభించింది. వైసిపి మేయర్‌కు మద్దతు ఇవ్వలేమని, తమ పార్టీ కాదని తేల్చి చెప్పింది. ఒక వేళ మేయర్‌కు మద్దతు ఇవ్వాలంటే వైసిపికి కనీసం మరో 7 మంది సభ్యుల మద్దతు అవసరం ఉంది. దీనిని ఆపార్టీ సమకూర్చుకునే అవకాశం లేదు. మేయర్ భర్త జయవర్ధన్ రెండు రోజుల నుంచి కోటంరెడ్డి సోదరులపై చేస్తున్న విమర్శలు దుమారం రేపుతున్నాయి. ఇది మేయర్ రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసేలా కనిపిస్తోంది. మేయర్‌గా అవకాశం కల్పించిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిపై వ్యక్తగత విమర్శలకు దిగడంతో భవిష్యత్తు మరో పార్టీ మేయర్ దంపతులను నమ్మే పరిస్థితి ఉండదనే ప్రచారం జరుగు తోంది. స్రవంతి అతి తక్కువ సమయంలోనే తన రాజకీయ భవి ష్యత్తుకు చెక్ పెట్టుకుందనే కొందరు రాజకీయ పరిశీలకులు బావిస్తు న్నారు. ఆమె అనేక ప్రయత్నాలు చేసినా కొందరు రాజకీయంగా దెబ్బతీశారనే ప్రచారం ఉంది.

- ◆డిసెంబర్‌లో అవిశ్వాసం
- ◆రూప్‌కుమార్ కోరిక తీరనుంది
- ◆టిడిపి నేతల వ్యూహరచన

మేయర్ పీటం "దేవరకొండ" కేనా..!

నూతన మేయర్‌గా వెంకటేశ్వరపురం గాంధీ గిరిజన కాలనీకి చెందిన 53వ డివిజన్ కార్పొటర్ దేవరకొండ సుజాతకు దక్కనుందని తెలుస్తోంది. ఐదో డివిజన్‌కు చెందిన ఒ. రవీంద్రకు రిజర్వేషన్ ఉన్నప్పటికీ ఆయనను టిడిపి బ్లాక్ లిస్టులో పెట్టినట్లు సమాచారం. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌కు మేయర్ పదవి కట్టబెట్టడానికే కొందరు ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం జరిగింది. మేయర్ ఎన్నిక జరగకుండా చూస్తే , రూప్‌కుమార్‌కు మేయర్ అవకాశం వస్తుందని బావించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొన్ని విషయాల్లో సీరియస్‌గా ఉంటారు. ఇలా చేస్తే టిడిపి పట్ల ప్రజల్లో విశ్వాసం తగ్గుతుందనే, ఇలాంటి విషయాలను సిఎం ఒప్పుకోరని ఆపార్టీ నేతలంటున్నారు. ఈ పరిస్థితుల్లో కొద్ది రోజులు రూప్‌కుమార్‌యాదవ్‌కు మేయర్‌గా అవకాశం వచ్చిన తప్పకుండా మేయర్ ఎన్నిక జరుగుతుందని తెలుస్తోంది.ఇదే జరిగితే దేవరకొండ సుజాతకు మేయర్ పీటం దక్కేలా కనిపిస్తోంది.

ఆటో డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి-ఉలవపాడు:స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో శుక్రవారం ఎస్ఐ అంకమ్మ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు నివారణ చర్యలు భాగంగా మద్యం తాగి నడపడం పరిమితికి మించి ఆటోలో ఎక్కువమందిని ఎక్కించుకోవడం ముందు సీట్లో అటు ఇటు కూర్చోబెట్టుకోవడం, సౌండ్ బాక్స్ అమర్చటం హైవేపై అతివేగంగా నడపడం రైతు కూలీలను 15 నుంచి 20 మంది దాకా ఎక్కించుకోవడం పై అవగాహన కల్పించారు. నిబంధనలను అతిక్రమిం చినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాల్య వివాహాల నిషేధంపై అవగాహన

ప్రజాశక్తి-ఉలవపాడు:మండల పరిధిలోని వీరేపల్లి మోడల్ స్కూల్లో శుక్రవారం విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా సి.డి.పి.ఒ డి.మాధవిలత పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు విద్యార్థి దశలోనే మంచి నడవడిక, క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివా సులు, ఉపాధ్యా యులు, సూపర్‌వైజర్ కె.రమాదేవి, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను సమీక్షించాలి

ప్రజాశక్తి-గుడ్లూరు

ప్రస్తుతం తయారవుతున్న నూతన ఓటర్ల జాబితాకు మధ్యన తేడాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి సమీక్షించాలని గుడ్లూరు తహ శీల్దార్ శ్రీనివాసులు రెడ్డి బిఎల్‌ఒలను ఆదేశించారు గుడ్లూరు రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు అధ్యక్షతన ఓటర్ల నమోదుపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహిం చారు. స్థానిక నివాసం దగ్గర ఒకే ఓటు ఉండేటట్లు నూతన ఓటర్లు జాబితా తయారు చేయాలన్నారు. దీనికి అవసరమైన పరిశీలన స్థానిక ఓటర్లు ఇంటికి పోయి బి ఎల్‌ఒలు సర్వే నిర్వహించాలని తెలియజేశారు

ప్రజానాట్యమండలి కళాకారుడి దారుణ హత్య

ప్రజాశక్తి-నెల్లూరు: రూరల్ నియోజకవర్గం పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని నారాయణ కళాశాల సమీపంలో ప్రజానాట్యమండలి కళాకారుడు కె.పెంచలయ్య (37)అత్యంత దారుణంగా హత్యకు గురయ్యాడు. శుక్రవారం పాఠశాలకు వెళ్లిన తన కుమారులను ఇంటికి తీసుకెళ్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తమ ముఖాలకు గుడ్డలు కట్టుకొని కత్తులతో వెంబడించి ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. మృతుడు కె.పెంచలయ్య స్థానిక సిపిఎం శాఖ సభ్యుడిగా, ప్రజానాట్యమండలి రూరల్ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నాడు. భార్య దుర్గా, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఒకరు తొమ్మిదవ తరగతి, మరొకరు ఐదవ తరగతి చదువుతున్నారు. ఆ ప్రాంతంలో యువతతో సన్నిహితంగా మెలుగుతూ, తన పాటలతో చైతన్యం చేస్తూండే వాడు. ఈ క్రమంలో ఇటీవల పోలీసు శాఖతో కలిసి గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు, సదస్సులు నిర్వహించాడు. గంజాయి, డ్రగ్స్ సేవించడం వల్ల కలిగే అనర్థాలు వివరిస్తూ ఆర్‌డిటి కాలనీలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడు. ఈ చర్యల వల్ల తమ వ్యాపారాలకు నష్టం కలుగుతుందని, స్థానికంగా గంజాయి విక్రయిస్తున్న ఓ మహిళ పక్కా వ్యూహ రచన చేసి పెంచలయ్య పై ఈ దారుణానికి ఒడిగట్టిందన్నా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ సమాచారం తెలిన రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మృతుడు పెంచలయ్య దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించేందుకు దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలంలో హత్య చేసేందుకు దుండగులు వినియోగించిన మరణాయుధాలను పోలీసులు సేకరించారు.

గంజాయి విక్రయాలకు అడ్డుకుంటే హత్యకు పాల్పడతారా..

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

గంజాయి, డ్రగ్గ్‌కు బానిసలు కావద్దని, చెడు వ్యసనాలకు గురై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదంటూ తన పాటలతో యువతను చైతన్యం చేస్తూ గుట్టు చప్పుడుకాకుండా తాము చేసుకుంటున్న వ్యాపారానికి అడ్డుగా తగులుతూ కంటిలో నలుసులా వ్యవహరిస్తున్నాడని ప్రజా నాట్యమండలి రూరల్ కార్యదర్శి కె.పెంచలయ్యను కిరాయి గుండాలు, గంజాయి విక్రయ ముఠా సభ్యులు దారుణంగా హత్యకు పాల్పడటం అమా నుషమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. ఆర్‌డిటి కాలనీ సిపిఎం శాఖ సభ్యుడు, ప్రజానాట్యమండలి రూరల్ కార్యదర్శి దారుణంగా హత్యకు గురైనట్లు సమాచారం తెలియడంతో హుటాహుటిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు జిజిహెచ్‌కి చేరుకుంది. పోలీసు శాఖ జిల్లాలో గంజాయి అక్రమ విక్రయాలను అడ్డుకుంటామని, డ్రగ్స్ అంతం చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పత్రికలు ప్రకటనలు విడుదల చేస్తుందని, అయితే ఆ దిశగా పోలీసు శాఖ పనిచేస్తున్న దాఖలాలు కనిపించడం లేదన్నారు. ప్రతి నిత్యమూ ఎదొక చోట గంజాయి, డ్రగ్స్ సేవించి యువత రోడ్లపై తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు సోషల్ మీడియాలో కథనాలు ప్రచురితం అవుతూనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం స్పందించి జిల్లాలో గంజాయి, డ్రగ్స్ విక్రయాలను అడ్డుకొనేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ,కె.అజయ్‌కుమార్, కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, పి.సూర్యనారాయణ, అల్లాడిగోపాల్, ఐద్వా రూరల్ కార్యదర్శి షాహినాబేగం, అల్లాడి గోపాల్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పి.నరసింహ, ఎం.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఫైల్ ఫొటో పెంచలయ్య

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

విద్యాసమస్యలపై అలుపెరుగని పోరాటం

ప్రజాశక్తి-నెల్లూరు:విద్యా రంగంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేసి విజయాలు సాధించిన ఘనమైన చరిత్ర కలిగిన విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ (భారత విద్యార్థి ఫెడరేషన్) అని మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 47వ జిల్లా మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యారంగంలో నెలకొంటున్న మార్పులు, వాటిని అనుగుణంగా ఏర్పడుతున్న సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఒక ప్రణాళిక బద్ధమైన పోరాట ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. గతంలో పలు విద్యార్థి సమస్యలపై పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐకి ఉందని గుర్తు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోగా విద్యా వ్యతిరేక చట్టాలను అమలు చేసేందుకు గట్టి ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు అనేక రకాల ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా రూ.6000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ బకాయిలను చెల్లించి విద్యార్థుల మానసిక ఒత్తిడిని తొలగించాలన్నారు. మహాసభల చివరగా జిల్లా ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా టి.త్రివిక్రమ్, వి.నరేంద్ర, ఉపాధ్యక్షులుగా జి.విష్ణు, డి.యగ్నేష్, సహాయ కార్యదర్శులుగా షేక్. అర్షం, వినీల్ కమిటీ సభ్యులుగా అమర్ ,ప్రవీణ్ ,నాగేంద్ర ,వేణు ,సుమంత్ ,మస్తాన్ వలి, దివేష్ ఎన్నికయ్యారు

రక్తదానం గొప్పది

పజాశక్తి-కందుకూరు: ఒంగోలులోని కిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న ఒక పేషంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న బ్లడ్ డొనార్స్ గ్రూపు సభ్యుడు కందుకూరు పట్టణం సింహాద్రి నగర్ కి చెందిన కందుకూరు పంచాయతీరాజ్ ఆఫీసులో పనిచేసే జంపాల వెంకట లక్ష్మణరావు వెంటనే స్పందించి కందుకూరు నుండి ఒంగోలు వెళ్లి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో ఆదుకొని రక్తదానం చేసిన లక్ష్మణరావుకి పేషెంట్ తరపు బంధువులు కతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.



నేడు శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-కందుకూరు: ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్,ఎంప్లాయిమెంట్ ఆఫీసు , సీడాప్ సంయుక్తంగా 29న కందుకూరు శ్రీ గాయత్రి విద్యా పరిషద్ డిగ్రీ కాలేజ్‌లో ఉదయం 9:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జాబ్ మేళా జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ పి.గీతా శ్రీనివాసరావు తెలిపారు. కళాశాల కళాశాల చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు, కళాశాల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి గీతా శ్రీనివాసరావు,ఇంటర్మీడియట్ డీన్ పాతూరి వెంకటేశ్వర్లు కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు చేతుల మీదుగా జాబ్ మేళా పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళలో 15 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు. నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు తెలియజేశారు.జిల్లాలో ఉన్న పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, ఏదైనా డిగ్రీ చదివిన నిరుద్యోగ యువత అందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవచ్చును. ఈ జాబ్ మేళ లో పాల్గొను యువతీ,యువకులు ఆధార్ కార్డ్ జెరాక్స్, బయో డేటా, రేసుమ్ తీసుకురావాలని కోరారు.మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 7286822789, 9988853335, 8712655686, 8790118349, 8790117279 9392737074 9392737075 ను సంప్రదించాలన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ

ఎర్రజెండా కప్పుతున్న సిపిఎం నాయకులు



భౌతికకాయానికి పూలమాలేసి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కామ్రేడ్ తాళ్ల వెంకయ్య సేవలు మరువరానివి

పలువురు నాయకులు సంతాపం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:సిపిఎం సీనియర్ నాయకులు తాళ్ల వెంకయ్య (78) పార్టీకి చేసిన సేవలు మరువరానివని ఆపార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. తాళ్ల వెంకయ్య గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మతి చెందాడు. బుచ్చిరెడ్డిపాలెం మం డలం, పెనుబల్లి గ్రామం లోని ఆయన నివాసంలో శుక్రవారం అంత్యక్రియలు జరిగాయి.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం, రైతు సంఘం నాయకులు పులిగుండ్ల శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు, ఎం. పుల్లయ్య, గండవరపు శ్రీనివాసులు, పోతంశెట్టి శ్రీనివాసులు, చల్ల కొలుసు మల్లికార్జునరావు, సూర్యనారాయణ, తిరకాల దయాకర్, కత్తి శ్రీనివాసులు, న్యాయవాది ఐ.రాజా, జిల్లా, మండల సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయన భౌతికకాయానికి పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. తాళ్ల వెంకయ్య 1978 నుంచి 9 మంది సభ్యులతో ప్రారంభమైన యువజన సంఘం లో ఉన్నారు. 1979లో జరిగిన భూ పోరాటంలో ఆయనది కీలక పాత్ర. 1980లో ముత్యాల గురునాథం, వాలిమేటి రామచంద్రారెడ్డి, చెక్కా సుధాకర్‌లతో పాటు ఆయనను కూడా జైల్లో వేసి జీవిత ఖైదు శిక్ష విధించారు. 1984 -85 లో పెనుబల్లి గ్రామంలో శాఖ ఏర్పడగా ఆయనను కార్యదర్శిగా నియమించారు. ఆయన స్వగ్రామమైన పెనుబల్లి గ్రామంలో సిపిఎం తరపున సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొంది ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా ఉండి ఆ గ్రామానికి సేవలందించారు. 1978 వ సంవత్సరం నుండి నేటి వరకు ఆయన సిపిఎంలో కొనసాగి ఆ పార్టీకి ఎన్నో సేవలందించారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి విఎస్ఆర్ సంతాపం

సిపిఎం సీనియర్ నాయకులు తాళ్ల వెంకయ్య మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. నెల్లూరు జిల్లా సిపిఎం ఉద్యమంలోను, పెనుబల్లి పార్టీ బలోపేతానికి వెంకయ్య చివరి వరకు పని చేశారని, ఆయన మృతి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు:చేయి చేయి కలుపుదాం పేదవారి అవసరాలను తీర్చుదాం అనే నినాదంతో.శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు దుప్పట్లు దాతలు సహకారంతో కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే కొంతమంది పేదలకు దుప్పట్లు పేదలకు, నిరాశ్రయులకు,యాచకులకు భోజనం ప్యాకెట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొత్తూరి వెంకట సుధాకర్ రావు, ఇస్కాల మధుసూదన్ రావులు మాట్లాడుతూ రవ్వా శ్రీనివాసులు నిస్వార్థముతో సేవ చేయాలనే ఉద్దేశంతో పేదవారికి అవసరమైన వివిధ రకాల సేవలను అందిస్తున్నారన్నారు.

పలుచోట్ల జ్యోతిరావు పూలే వర్ధంతి

నెల్లూరు విద్యుత్ భవన్‌లో

నెల్లూరు రూరల్ ఐద్వా ఆధ్వర్యంలో

నెల్లూరు నగరం ఐద్వా ఆధ్వర్యంలో

నెల్లూరు కెవిపిఎస్ ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-నెల్లూరుఅర్బన్

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాకాణి పూజిత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి లు జ్యోతిరావు పూలేకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ కార్యాలయంలో మహనీయులు, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు.ఈ సందర్భంగా బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవయుగ వైతాళికుడిగా కీర్తించబడిన మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి టీడీపీ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, ముచ్చు వేణు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కందుకూరు టిడిపి కార్యాలయంలో

వైసిపి కార్యాలయంలో

స్థానిక పామూరు రోడ్ లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ ఎంఎల్‌ఎ మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మహాత్మ జ్యోతిబాపూలే కి ఘనంగా నివాళులర్పించారు. తొలుత మహాత్మ పూలే,సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ద్రోణాదుల చైతన్య, తోకల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు: సామాజిక ఉద్యమకారుడు.. కుల వివక్షతపై యనలేని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని పురస్కరించుకొని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్. మస్తాన్‌బీ. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి. శివకుమారి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక ఉద్యమకారులని కుల వివక్షత పై ఎనలేని పోరాటం చేశారన్నారు. మహిళలకు చదువు చెప్పడానికి రాత్రి పూట బడులు ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటి ఆఫీస్ బేరర్స్ షేక్ శంషాద్. కే పద్మ. ఎన్.వి సుబ్బమ్మ. జిల్లా కమిటీ సభ్యులు కే సంపూర్ణమ్మ. పాల్గొన్నారు.

విద్యుత్ భవన్‌లో

ప్రజాశక్తి-నెల్లూరు: విద్యుత్ భవన్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా మహాత్మజ్యోతిరావు పూలే చిత్రపటానికి జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ కె. రాఘవేంద్రం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టెక్నికల్ బాల చంద్ర పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుకార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ సురేష్ , స్టెనో మాధవి, సీనియర్ అసిస్టెంట్స్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్‌లో

కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా మహిళా విద్యకు బాటవేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతి రావు పూలే అని అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) రూరల్ కమిటీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పొదలకూరు రోడ్డు ప్రాంతంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐద్వా రూరల్ కార్యదర్శి షాహిన బేగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం లో కుల వివక్ష కు వ్యతిరేకంగా పోరాడిన మొదటి వ్యక్తి అని, ఆయన ఆ కాలం లో చూపిన మార్గం నేటికి అనుసరణీయమన్నారు. అనంతరం ఐద్వా రూరల్ గౌరవ అధ్యక్షులు అరిగేల రమమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే బాల్య వివాహాలను, సతి సహగమనం వ్యతిరేకించిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అనంతరం గురజాడ అప్పారావు వర్ధంతి పురస్కరించుకొని ఐద్వా రూరల్ కమిటీ ఆధ్వర్యం లో 5 ప్రభుత్వ హైస్కూల్ ల లో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో వ్యాస రచన పోటీ విజేతలకు బహుమతులను అందజేశారు.

కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య, ఆలూరు తిరుపాలు, పాదరిర్తి మస్తానయ్య, శ్రీపతి వెంకయ్య, నూకలపాటి రమణయ్య, శ్రీహరి, ఎస్‌కె అమీర్‌బాషా, శేషం సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆల్ ఇండియా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు: సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు విజయవంతం చేయాలని పిలుపు నిస్తూ ముద్రించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహిం చారు. బుధవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్య ంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుల బృందం ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీ వి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి, నాలుగు లేబర్ కోడ్లను తీసుకువస్తూ నోటిఫై చేసింది. ఇది కార్మికులకు అన్యాయం చేయడమేనన్నారు. అటువంటి తరుణంలో జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని జనవరి 4, 2026న విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభలో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కె.పెంచల నరసయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వజ్రమ్మ, సునీల్ ,అశోక్, మనోజ్, గురవయ్య, క్రాంతి, సుగుణమ్మ, రమాదేవి ,చెన్నయ్య పాల్గొన్నారు.

మా కుటుంబ కలహాలతో 'పమిడి'కి సంబంధం లేదు..

ప్రజాశక్తి-కావలి : మా కుటుంబ కలహాలతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరికి ఎటువంటి సంబంధం లేదని కావాలనే ఆయనను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు తన భార్య గీతాంజలి ఆయనపై నిందారోపణలు చేస్తుందని వేజెండ్ల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు కుటుంబ సభ్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2016లో తనకు వివాహం జరిగిన నాటి నుంచి కొన్ని రోజులు తాము సజావుగానే కాపురం చేశామని, అనంతరం ఇరువురి మధ్య చిన్నపాటి గొడవలు తలెత్తాయని తెలిపారు. తాను కానీ, తన కుటుంబ సభ్యులు కానీ ఎప్పుడూ కూడా భార్య గీతాంజలిపై ఎటువంటి దాడులు గానీ చేయలేదని, కావాలనే ఆమె అమ్మ కామాక్షి చెప్పిన పోని మాటలు విని, తనపై నిత్యం గొడవలకు దిగేవారని తెలిపారు. ఎన్నోసార్లు పెద్దల సమక్షంలో ఇరువురు మాట్లాడుకున్నారు. ఆమె వారి అమ్మ మాటలు వినే తరహో కాపురానికి రాలేదని తెలియజేశారు. అయితే తన స్వగ్రామం దగదర్తి మండలంలోని తనకు ఎటువంటి భూముల విషయమై తన బతుకుదెరువు కోసం పమిడి రవికుమార్ చౌదరి భూములను మేము కౌలుకు చేసుకుంటున్నామని తెలిపారు. అయితే తన పరిస్థితి చూసిన ఆయన తనకు ఇబ్బంది లేకపోవడంతో ఆయన గెస్ట్ హౌస్‌లోనే ఓ ఇంటిలో ఉండమని చెప్పడంతో అక్కడే ఉంటున్నామని తెలిపారు. అయితే ఆయన ఎప్పుడూ కూడా తన భార్య గీతాంజలిపై అసభ్యకరంగా మాట్లాడటం కానీ, లైంగిక వేధింపులు చేయటం కానీ, కొట్టించటం గానీ లేదన్నారు. ఏదైనా ఆధారం ఉంటే బయట పెట్టాలన్నారు. పమిడి రవికుమార్ చౌదరి కూడా తమ గొడవలు తెలుసుకుని ఎన్నోసార్లు సర్ది చెప్పినా.. తన భార్య వినలేదని తెలియజేశారు. అలానే గతంలో పమిడి రవికుమార్ చౌదరిపై దురుద్దేశంతోనే ఆయన సమక్షంలో మా భార్యను కొట్టినట్లు తన భార్య గీతాంజలి కేసు నమోదు చేయడంతో ఆయనపై కేసు నమోదు చేశారని తెలిపారు. అసలు తన కుటుంబ కలహాలకు ఆయనకు ఏ సంబంధం లేకపోయినా ఆయనను ఈ కేసులో ఇరికించారన్నారు. అలానే పమిడి రవికుమార్ చౌదరిని రాజకీయంగా దెబ్బతీసేందుకు అప్పటి ఎంఎల్ఎ ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ గా ఉన్న సుకుమార్ రెడ్డి, మనుబోలుపాటి సర్పంచ్ కలవకూరి శ్రీనివాసులురెడ్డి ప్రోద్భలంతోనే రవికుమార్ చౌదరిపై కేసు నమోదు చేయించారని తెలిపారు. తన భార్య చేసే పనులు నచ్చకనే తాను విడాకులు అప్లై చేశానని ఆ విషయం కోర్టులో నడుస్తుందని కోర్టు ఇచ్చే తీర్పును బట్టి తాము నడుచుకుంటామని తెలిపారు. అలానే కోర్టు వాయిదా కోసం మంగళవారం కోర్టుకు వచ్చిన తమపై అనవసరంగా తిరిగి వెళ్తుండగా తన భార్య గీతాంజలి వారి అమ్మ కామాక్షి గొడవకు దిగి దాడికి ప్రయత్నించారని, తమకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి తండ్రి ఉమామహేందర్ రెడ్డి, బళ్లి సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో పరిశీలన

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు మండల కేంద్రంలో కొత్తగా నిర్మాణం పూర్తిచేసుకున్న అన్న క్యాంటీన్ భవనాన్ని ఎంఎల్ఎ కాకర్ల సురేష్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. నిర్మాణ పనులు, వసతులు, ప్రజలకు అందించాల్సిన సేవలపై సమగ్రంగా అవగాహన తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం పేదలకు ప్రతి నియోజకవర్గంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలని సంకల్పం చేశారు. ప్రభుత్వ పథకాల ద్వారా పేదల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం

ప్రజాశక్తి-ఉదయగిరి : పూర్వ విద్యార్థుల దాతృత్వంపై ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అభినందించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఎజెడ్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ ఇచ్చి విద్యపై వారి మక్కువను చాటుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పుట్టిన ఊరికి ఉన్న పాఠశాల అభివృద్ధిలో భాగంగా తమవంతుగా చదివిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొరత తీర్చి ప్రయత్నంలో విద్యార్థులకు మరికొందరు ప్రోత్సాహం కోసం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. 1993లో పదో తరగతి చదివిన అప్పటి విద్యార్థులు గాజుల మున్న, రామక్రిష్ణ, సరిత, సుల్తానా ఇప్పుడు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారు. తమవంతుగా ఫర్నిచర్‌ను హెచ్ఎం శ్రీనివాసరావుకు అందజేశారు.

ఆత్మీయ సత్కారం

ప్రజాశక్తి-కావలి : కావలిలో ఇటీవల పదోన్నతులు పొందిన బలిజ నాయకులకు 'బలిజ, కాపు సంక్షేమ సంఘం' ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు నేతృత్వంలో శుక్రవారం స్థానిక పెన్షనర్ల భవనంలో ఘనంగా శాలువాలు కప్పి సత్కారాలు చేశారు. ఈ సందర్భంగా తోట వెంకట శేషయ్య మాట్లాడుతూ దేవరకొండ శ్రీనివాసరావును తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులుగా పదవి లభించిందని తెలిపారు. పసుపులేటి శ్రీనివాసులుకు పట్టణ వాణిజ్య శాఖ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారని తెలిపారు. జనసేన పార్టీలో ఉండి, కావలి ఏరియా ఆస్పత్రి అభివృద్ధి సలహా కమిటీ సభ్యులుగా, కొప్పోలు లక్ష్మి కావలి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్‌గా పదోన్నతులు పొందారన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు అలహరి నాగేశ్వరరావు, నన్నా సచ్చిదానందం, బచ్చు ప్రసాదరావు మాదాల హరిబాబు, గరికల మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల వద్ద కార్డన్‌సెర్చ్

ప్రజాశక్తి-కావలి : సామాన్య ప్రజలలో ధైర్యం నింపుటకు పోలీసు వ్యవస్థపై విశ్వాసం పెంపొందించి, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట లక్ష్యంగా శుక్రవారం కావలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దూరుపాడు గ్రామంలోని టిడ్కో హౌసెస్‌లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహణ చేపట్టారు. జిల్లా ఎస్.పి. ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్) సూచనల మేరకు, కావలి డీఎస్పీ పి. శ్రీధర్ ఆధ్వర్యంలో, కావలి రూరల్ సి.ఐ. రాజేశ్వరావు, కావలి సబ్ డివిజన్‌లోని సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 75 మందితో సర్చ్ ఆపరేషన్ చేశారు. చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు తెలియజేయాలని సూచించారు.

సీనియర్ కార్మికులకు సత్కారం

ప్రజాశక్తి-కావలి : శ్రీ శక్తి పథకం విజయవంతం కావడంలో గ్యారేజ్ కార్మికుల కృషి అభినందనీయమని ఎపిఎస్ ఆర్టీసీ రీజినల్ బోర్డ్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కావలి డిపో గ్యారేజీని సందర్శించారు. గ్యారేజ్ శుభ్రత నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్యారేజ్ పనిచేస్తున్న సీనియర్ మెకానిక్ సిబ్బందిని, ఒప్పంద కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ డి అనిరాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) బి మల్లికార్జున, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఏ.ఎం.కల్యాణ, నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి : శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ - 1 ఆధ్వర్యంలో కావలి మండలంలోని అల్లిగుంటపాలెంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో ఐదవ రోజులో భాగంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభానికి విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బి.రవికుమార్ మాట్లాడుతూ యువతకు రక్తదానం ఆవశ్యకతను తెలియజేశారు. డైరెక్టర్ పాపిరెడ్డి జానకిరామ్ మాట్లాడుతూ రక్తదానం ఎంతో ప్రాణదానం అని విద్యార్థులు క్రమశిక్షణతో సేవా భావంతో మెలగాలని సూచించారు. శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

రామస్వామికి ఆత్మీయ సత్కారం

ప్రజాశక్తి-కావలి : స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.బాషా ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు, సౌమ్యులు, సేవాతత్పరులు, డాక్టర్ మండికంటి రామస్వామి, కావలి (ఐఎంఎ) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, మర్యాదపూర్వకంగా కలుసుకొని, దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మోహన్ సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ, మెహబూబ్ సలీం బేగ్, రత్నమ్మ ఫౌండేషన్ ఎంవి ప్రసాద్ రావు, ఆదర్శ సేవాట్రస్ట్, దామా మధుసూదన్ రావు, సంయుక్త సేవాసంస్థ సురేంద్ర, బ్రెయిట్ బు హెల్ప్ నందపాటి రమేష్, హెల్ప్ సేవాసంస్థ సయ్యద్ షనిబాషా, విశ్రాంత ఉపతహశీల్దార్ మెహబూబ్ శిరాజ్ బేగ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.అజిత్ బాబు, విశ్రాంత లైబ్రేరియన్ చేవూరు ప్రభువ్య, ఎం.నాగరాజు, బాల్లి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని బోగోలు మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యాలయ అవరణంలో శుక్రవారం ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని జయమ్మ, నాగులవరం వ్యవసాయ సహకార సొసైటి చైర్మన్ చింతపాటి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ లక్కాకుల మాధవరావు, మండల ఉపాధ్యక్షులు కుంచాల తిరుమలేష్, సీనియర్ నాయకులు బత్తిని వెంకటేశ్వర్లు, కాంద్ర రఘురాం నాయుడు, కావలి ఎఎంసి డైరెక్టర్లు ఎల్. సుధీర్ బాబు, గణేశం రమేష్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పుట్టి సుబ్బారావు, గోచిపాతల కాంతయ్య, వెంకటసుబ్బయ్య, బోగిని ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సోమశిల - ఆత్మకూరు రోడ్డునిర్మాణం చేపట్టాలి : సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల ఆత్మకూరు రోడ్డు గోతులతో ఉండటంతో నూతనంగా రోడ్డు చేపట్టాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాజ్‌కేఫ్ సెంటర్ వద్ద నిరసన, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయిన ఇప్పటివరకు రోడ్ల పై ఉండే గుంతలో ఒక తట్టమట్టి కూడా వేయలేదన్నారు. ఎన్నికల గెలవడం కోసం అధికారంలోకి వచ్చిన 6నెలలో రోడ్లు వేస్తామని ఇచ్చిన హామీ అమలు చేయలేదని, సోమశిల ఆత్మకూరు రోడ్డు గోతులతో ఉన్నదని ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకం కనబడుతుందన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సోమశిల జలాశయం నీటిని విడుదల చేసేటప్పుడు గోతులు లేని హైవే రోడ్లు మీద వచ్చి వెళుతున్నారన్నారు. ఒక్కసారి మంత్రి ఆత్మకూరు నుండి సోమశిలకు ఈ భయంకరమైన గుంతల రోడ్డు మీద రావాలని మండల ప్రజలు కోరుతున్నారన్నారు. వర్షాలకు రోడ్డు మీద ఉండే గుంతలో నీళ్లు నిలబడి ఉండటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆనం అంటే అభివృద్ధి అంటారు ఈ రోడ్డు చూస్తేనే అభివృద్ధి కనబడుతుందన్నారు. మంత్రి తక్షణమే స్పందించి సోమశిల ఆత్మకూరు కొత్త రోడ్డు వేయాలని, అలాగే వర్షాల సమయంలో ముత్తుకూరు, కమ్మవారి పల్లి వాగులలో నీళ్ళు నిలబడి ఉండటం వల్ల ప్రయాణికులు ఇబ్బందికరంగా, ప్రమాదకరంగా ఉందని వాటిపై బ్రిడ్జిలు నిర్మించాలన్నారు. లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలను ఐక్యం చేసి రోడ్ల సమస్యపై పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో అనంతసాగరం సిపిఎం కార్యదర్శి జక్రయ్య, నాయకులు ఫక్రుసా, నాగులూరు వెంకటేష్, సంధాని, లక్ష్మయ్య, నరసింహులు, ఆటో కార్మిక సంఘం సిఐటియు మండల అధ్యక్షులు నాయబ్ జానీ, కార్యదర్శి మస్తాన్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి..

- జిల్లా అధ్యక్షులు దేవకుమార్ రెడ్డి పిలుపు

మాట్లాడుతున్న దేవకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-వింజమూరు

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. వింజమూరులోని గోనుగుంట రామయ్య కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కార్యాచరణలో భాగంగా జరిగిన కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన వేళచ్చేరి శాసనసభ్యులు హసన్ మౌలాలి పరిశీలకులుగా హాజరయ్యారు. ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా మండల నాయకుల సహకారంతో కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎఐసిసి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని సంస్థాగత నిర్మాణంలో ముందుకు తీసుకెళ్లాలని, అదేవిధంగా రాష్ట్రాల జిల్లాల స్థాయిలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కార్యకర్తలందరినీ సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశీలకులు జిల్లా నాయకులు నియోజకవర్గ ఇన్‌ఛార్జులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన నిర్ణయాలను తెలియజేశారు. ఎన్నికలలో నియోజకవర్గ స్థాయిలోని అన్ని మండలాల్లో నిర్వహణ కమిటీల నాయకులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రాజగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ జగదీష్, నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నేతకు కన్నీటి వీడ్కోలు..

- బోరుమన్న గట్టుపల్లి ప్రజానీకం
- ప్రసాద్ నాయుడు అంత్యక్రియల్లో ఎంఎల్ఎ కాకర్ల

నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

ప్రజాశక్తి-జలదంకి

టిడిపి నేత గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు అంతిమయాత్ర సందర్భంగా ప్రజానాయకుడిని కోల్పోయామని గట్టుపల్లి ప్రజానీకం కన్నీటి వీడ్కోలు పలికారు. శుక్రవారం చింతల పాలెంలో జరిగిన ప్రసాద్‌నాయుడు అంత్యక్రియలకు స్థానికులతో పాటు మండలంలోని ఆయన సన్నిహితులు సహచరులు ఉదయగిరి నియోజకవర్గంలోని పలు మండలాల అగ్రనేతలు హాజరయ్యారు. తిరిగిరాని లోకాలకెళ్లిన తమ నాయకుడికి మిత్రుడికి కడసారి వీడ్కోలు పలికారు. ప్రసాద్ నాయుడు అంత్యక్రియల సందర్భంగా గ్రామంలో విషాద ఛాయలు అలము కున్నాయి. అంత్యక్రియలకు హాజరైన వారంతా కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన అనుచరులు అభిమానులు ఎక్కెక్కి ఏడ్చిన తీరు అక్కడున్న అందరిని కలిచివేసింది. ప్రసాద్ నాయుడుపై ఉన్న అభిమానాన్ని చూసి ఎంఎల్ఎ కాకర్ల సైతం చలించి కన్నీటి పర్యంతరమయ్యారు. ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఈ కార్యక్రమాలకు విచ్చేసి ప్రసాద్ నాయుడు మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. దారుణ హత్యకు గురైన గొట్టిపాటి ప్రసాద్ నాయుడు కుటుంబానికి అండగా నిలుస్తామని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ భరోసానిచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ అండగా నిలుస్తుందని వారికి ధైర్యం చెప్పారు. వారికి ధైర్యం నింపుతూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మానసికంగా సామాజికంగా కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న మానసిక వేదనను, ప్రసాద్ నాయుడు లోటను తీర్చలేమన్నారు. ఎల్లవేళలా అండగా నిలుస్తామని ఈ దారుణ హత్యకు కారకులైన నిందితులను చట్టం ముందు నిలబెడతామన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ వెంట టిడిపి నాయకులు పులుగుంట మధుమోహన్‌రెడ్డి, మెట్టుకూరి చిరంజీవిరెడ్డి తదితరులున్నారు.

సిఐటియు మహాసభల జయప్రదానికి పిలుపు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ముత్తుకూరు

డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నం కేంద్రంగా జరగనున్న సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను అంగన్‌వాడీ వర్కర్స్ జయప్రదం చేయాలని జిల్లా సిఐటియు కార్యదర్శి గడ్డం అంకయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ముత్తుకూరు మండల కేంద్రం శ్రామిక భవనంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ వర్కర్స్‌తో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం నెలకు రూ.26వేలు చెల్లించాలని జిల్లా సిఐటియు కార్యదర్శి పేర్కొన్నారు. స్కీం వర్కర్లను కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ డైలీ వేజ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. బిసి సంక్షేమ బోర్డును పునరుద్ధరించి హమాలీ ఆటో ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలయ్యే చర్యలు తీసుకోవాలన్నారు. విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ఆయన కోరారు. కనీసం పెన్షన్ నెలకు రూ.9వేలు చెల్లించాలన్నారు. ఓపిఎస్‌ను అమలు చేయాలని, విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నిర్వాహకులు డి.సుగుణమ్మ, రాజేశ్వరమ్మ, ఆదిలక్ష్మి, సుబ్బమ్మ, నాగమణి, సుప్రజ, శ్రావణి, శ్రీలత, శైలజ, హిమబింధు, కామేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల జ్యోతిరావు పూలే వర్ధంతి

ప్రజాశక్తి-కావలి : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం కావలి ఏరియా హాస్పిటల్‌లో బిసి ఐక్యత భవన్ మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కావలి పట్టణంలోని బిసి ఐక్యత భవన్ రాష్ట్ర నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కావలి పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డులో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడుతూ జేజేలతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ విజయవాణి, బీసీ ఐక్యత భవన్ ప్రధాన కార్యదర్శి నాయుడు పరిశుద్ధరావు మాట్లాడారు. కార్యక్రమంలో బిసి ఐక్యత భవన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉరిటి గోవిందు, వ్యవస్థాపక అధ్యక్షులు చిన్నివరప్రసాదరావు, లాయర్ సాయిప్రసాద్, లాయర్ అభిసాగర్, జయప్రకాష్, లోక్‌సత్తా మాలకొం డారెడ్డి, మంద కిరణ్, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్‌భాషా, రిటైర్డ్ టీచర్‌కోటేశ్వర రావు, వి సేవా ఫౌండేషన్ బ్లడ్ మోటివర్ వినయ్ కుమార్, బ్లడ్ బ్యాంకు ల్యాబ్ టెక్నీషియన్ రాజశేఖర్, సిస్టర్ నూర్జహాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : మండలంలోని సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన 'మహాత్మ జ్యోతిరావు పూలే' వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఘన నివాళులర్పించారు. "విద్య లేనివాడు వివేకవంతుడు కాడని, వివేకం లేనివాడు నీతిమం తుడు కాడిని" చాటిచెప్పిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు.

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో శుక్రవారం సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే 135వ వర్ధంతి సందర్భంగా విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో పూలే సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ డి.మనోహరరెడ్డి, డైరెక్టర్ కె.తాతిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ద్వారకానాథ్ చౌదరి, ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, షరీఫ్, కళ్యాణి, శ్రీనివాసులరెడ్డి, శ్రీహరి, శివకుమార్ రెడ్డి, రమేష్, రమణయ్య, జగన్నాథం విద్యార్థులు పూలేకు నివాళులర్పించారు.

రైతుల భూములు తీసుకోవద్దు..

మాట్లాడుతున్న తాళ్లూరు మాల్యాద్రి

ప్రజాశక్తి-కావలి

బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా శుక్రవారం కావలి మండలంలో రుద్రకోట, గుమ్మడి బొందల, ఆకుతోట, చెన్నాయ పాలెం, పాముగుంట పాలెం, పట్టపుపాలెం, ఆనెమడుగు, మొండిదిన్నెపాలెం, తదితర గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో "బలవంతంగా భూములు భయపెట్టి తీసుకోవద్దని, అది చాలా దుర్మార్గమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ ప్రజలు సంఘటితం గా ఉండాలని ఈ బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ గ్రామాల్లో బిపిసిఎల్, తదితర కంపెనీలకు రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదల భూముల్లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దళారీగా వ్యవహరిస్తుంద న్నారు. రైతులు భూములు ఇవ్వద్దని ఆయన తెలిపారు. అందుకని తక్షణమే రైతుల భూములు తీసుకోకుండా ప్రభుత్వం వారు ఆపాలని మాల్యాద్రి డిమాండ్ చేశారు. వ్యవసాయాన్ని కాపాడాలని ఆ రకంగా ఆదుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వెంకటేశ్వర్లు, వ్యకాసం కావలి మండలం కార్యదర్శి రాధాకృష్ణయ్య, డివైఎఫ్ఐ నాయకులు అడపాల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు డి.దాసు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు హైస్కూల్‌లో శుక్రవారం వ్యక్తిత్వ వికాసం - నైతిక విలువల గురించి వ్యక్తిత్వ వికాస నిపుణులు వెలిశెట్టి నారాయణ రావు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలన్నారు. విద్యార్థి దశనుండి క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని తెలిపారు. మానవత సంస్థ పూర్వ అధ్యక్షులు పి.తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్షణాలు అలవర్చుకొని విజయం సాధించాలని, తల్లిదండ్రులు గురువులు పెద్దలను గౌరవించాలని సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. మానవత సంస్థ ఆశయాలను, సంస్థ ద్వారా జరుగుతున్న సేవలను అధ్యక్షులు వెండి దండి వెంకటేశ్వర రెడ్డి వివరిస్తూ గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 8మంది విద్యార్థులకు రూ.500 చొప్పున రూ.4వేల ప్రోత్సాహక నగదు, మెమెంటోలను, ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి గుత్తి కొండయ్య, ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య, పోలక తిరుపతిరెడ్డి, సేగు కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు మెమెంటోలు అందజేసిన దృశ్యం

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జిల్లాలో తుపాన్ ప్రభావం ఉండడంతో ఆత్మకూరు డివిజన్‌లోని అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని తెలిపారు. శుక్రవారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ సోమశిల జలాశయం నుండి భారీగా నీటి విడుదల చేయనున్నారని, పెన్నానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్‌డిఒ సూచించారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహశీల్దార్లు తుపాన్ ప్రభావాన్ని ప్రజలకు తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. మత్స్యకారులు 1వ తేదీ వరకు చేపల వేటకు వెళ్లకూడదని సూచించారు. జలాశయం నుండి మూడు లక్షల క్యూసెక్కుల పైగా నీటి విడుదల చేయనున్న నేపథ్యంలో ఈత కోసం నదిలో వెళ్ళరాదని, అలాగే వాగుల వద్దకు పశువుల మేత కోసం పశువులను తీసుకెళ్లరాదని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి ఆస్తి నష్టం నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

12వ వార్డులో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని 12వ వార్డులో శుక్రవారం ఇంటింటికి తిరిగి, డెంగ్యూ జ్వరం, వైరల్ ఫీవర్స్, లార్వా సర్వే, ఫీవర్ సర్వే చేసి నారు, జ్వరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక 12వ వార్డు అలహరి అపార్ట్మెంట్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో యుపిహెచ్‌సి రాజీవ్ నగర్ డాక్టర్ మేఘనాథ్, 12వ వార్డ్ టిడిపి ఇన్‌ఛార్జ్ దావులూరు దేవకుమార్, సూపర్‌వైజర్ ఝాన్సీ, మధుసూదన్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామ నివాసి **కాకుమాని తిరుపతయ్య,** తండ్రి **బసవయ్య**కు చెందిన **డాక్యుమెంట్ నెంబర్ 6567/2010** నెంబరు గల ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. వెంకటాద్రిపాలెం నుండి కందుకూరు జెరాక్స్ సెంటర్‌కు వెళ్తుండగా మార్గంమధ్యలో పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
కాకుమాని తిరుపతయ్య, తండ్రి **బసవయ్య,**
వెంకటాద్రిపాలెం గ్రామం, కందుకూరు మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,
సెల్ నెంబర్: **9247871200**

డాక్యుమెంటు పోయినది

చిటాని సుగుణ కుమారి, భర్త **విష్ణువర్దన్ రెడ్డి,** డోర్ నెం.45/142-ఎ58 రు, నెం.1 రు ప్లాటు, రోడ్ నెం.3 రు, రామలింగేశ్వర నగర్, వెంకటరమణ కాలనీ, కర్నూలు జిల్లా అను నేను నాకు సంబంధించిన కర్నూలు జిల్లా అను నేను. నాకు సంబంధించిన కల్లూరు మండలం, లక్ష్మీపురం గ్రామంలోని సర్వే నెం.732/1 రులోని శ్రీ లక్ష్మీ నివాసం అను పేరు గల నెం.91, 92 ర్లు ప్లాట్లును విక్రయించుటకు ఆస్తియొక్క **ఒరిజినల్ డాక్యుమెంటు నెం.8439/2014 రు** ను తీసుకొని నేను **తే22-11-2025** దిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వెంకటాచలంలోని నా శ్రేయోభిలాషిని కలిసి సదరు దస్తావేజును చూపించి అక్కడే జెరాక్స్ కొరకు పోవుచుండగా మార్గ మధ్యములో పోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికిననూ కనిపించలేదు. ఎవ్వరికైనా సదరు **ఒరిజినల్ డాక్యుమెంటు నెం.8439/2014 రు** దొరికిన యెడల పై తెలిపిన అడ్రస్సుకు తెచ్చి ఇవ్వవలసినదిగా కోరడమైనది.

పలుగ్రామాల్లో 'రైతన్నా మీకోసం'

కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని భీమవరం, నెర్దనం పాడు గ్రామాలలో రైతన్నా మీకోసం కార్యక్రమంను శుక్రవారం మండల వ్యవసాయాధికారి ఎన్ కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ జనార్ధన్ నాయుడు, భీమవరం సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గంగాధర్ గ్రామంలోని ఇంటింటికి తిరిగి రైతన్నా మీకోసం కరపత్రాలను రైతులకు అందజేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఐదేళ్లలో రైతులను రాజులుగా చేసేందుకు ప్రభుత్వం ఐదు విధానాలతో అమలు చేయుచున్న కార్యాచరణ వివరాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, మద్దతు ధర గురించి వివరించారు. మాజీ సర్పంచ్ శాఖమూరి నారాయణ, కోట విజయ భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ శ్రీనివాసులు, సిఇఒ మల్లికార్జున్ రెడ్డి, వ్యవసాయ సహాయకులు కె వెంకటేశ్వర్లు, నాయకులు ఒంగోలు శ్రీనివాసులురెడ్డి, ఈశ్వర్ రెడ్డి, యలగాల వెంకటేశ్వర్లు మండల విస్తరణ అధికారి కె.వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ఇంటి పన్ను వసూలు

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీకి చెల్లించాల్సిన అన్ని పన్నులు ఆన్‌లైన్‌లోనే వసూలు చేసేలా ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన మండలంలోని అన్ని పంచాయతీలకు సంబంధించిన బిల్ కలెక్టర్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

సిజిఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు : ప్రజా విజ్ఞప్తుల దినంలో వచ్చిన అర్జీల పరిష్కారంలో సంబంధిత వీఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలని తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన విఆర్ఒలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమీక్షలో డిప్యూటీ తహశీల్దార్ బషీర్, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, శ్రీనాథ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు ఉన్నారు.

తుపాన్‌తో జాగ్రత్త..

ప్రజాశక్తి-ఉదయగిరి : రానున్న ద్విత్వా తుపాన్‌తో మండల ప్రజలు రైతులు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని మండల డిప్యూటీ తహశీల్దార్ షాజియా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 29 నుండి ఒకటో తేదీ వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నాయని మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులకు హెల్ప్‌లైన్ కోట్రోల్ నెంబర్ 9989502077 లేదా 9490085288 తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశామన్నారు.

కుంకుమ పూజ

ప్రజాశక్తి-కావలి : కావలి కలుగోలమ్మ శాంభవి ఆలయంలో వైసిపి నాయకులు శుక్రవారం కుంకుమపూజ నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆయురారోగ్యాలతో సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుతూ, కావలి పట్టణ, నియోజకవర్గ నాయకులు మహిళలు విశేషంగా పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో జెడ్‌పిటిసి జంపని రాఘవులు, ఎఎంసి చైర్మన్ మాజీ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, షాహుల్ హమీద్, చందు, చైతన్య యాదవ్, తిరుపతి, పార్థు సునీల్ గవాస్కర్, పరుసు మాల్యాద్రి, చెన్నుపాటి ప్రసాద్ నాయుడు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యేక శిబిరాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో బిఎస్‌సి హన్స్ వ్యవసాయం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు గ్రామీణ పని అవగాహనా కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం కింద ప్రత్యేక శిబిరంను జాతీయ సేవ పథక అధికారిణి అధికారులు డాక్టర్ ఎస్. సునీత పి.వెంకటేశ్వర్లు అధ్వర్యంలో బోధన బోధనేతర సిబ్బంది సమక్షంలో జెడ్‌పి ఉన్నత పాఠశాలలో గండిపాలెం వెంగళరావునగర్ ప్రజానీకం కోసం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. యువత విద్యతో పాటు సామాజిక స్పృహను పెంపొందించుకుని సేవాభావాన్ని అలవరుచుకుని మంచి నడవడికతో, క్రమశిక్షణతో మెలిగి, వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి కూడా తమ వంతు కృషి చేయాలని సందేశం ఇచ్చారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణా రెడ్డి, వ్యవసాయ కళాశాల విద్యార్థి కార్యకలాపాల అధికారి డాక్టర్ టి.గోపికృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు హసీనా, మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పశువైద్య అధికారి రాఘవేంద్ర, సామాజిక ఆరోగ్య అధికారిణి మెర్సీ, సర్పంచ్ ఎం.తిరుపతి, కళాశాల ఆచార్యులు డాక్టర్ ఎ.వి.ఎస్. దుర్గాప్రసాద్, డాక్టర్ పి.లావణ్యకుమారి, డాక్టర్ ఎం.కిషన్ తేజ్, కళాశాల పరిపాలన అధికారిణి కుమారి, ఎం.కమల ప్రియ, డాక్టర్ పి.శోభారాణి, డాక్టర్ బి.క్రాంతి కుమారి, డాక్టర్ జి.నాగహరీష్, డాక్టర్ జె.సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

In The Court of The Principal Junior Civil Judge : Nellore

O.S.No. 931 / 2023

Andhra Pradesh Grameena Bank, Erstwhile Andhra Pragathi Grameena Bank, MMB Branch, Santhapeta, Nellore City. Rep. by its **Branch Manager** - Plaintiff

Vs

1. Devarakonda Raghu and another - Defendants

Notice

To,
D1. Devarakonda Raghu,
S/o Late **Venkataiah,**
resident of Door No.4/34, Gandhi Girijana Colony, Venkateswara Puram, Near Polytechnic College, Nellore City.
D2. Katta Venkateswarlu,
S/o **Peda Venkaiah,**
resident of Door No.4/34, Gandhi Girijana Colony, Venkateswara Puram, Near Polytechnic College, Nellore City.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే15-12-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

చుక్కా రమేష్, B.Com., B.L.,
షేక్ రూహి, M.Sc., L.L.B.,
యస్.సుధీర్, M.Sc., L.L.B.,
కె.హిమబిందు, M.B.A., L.L.B.,
కె.కిషోర్, B.Tech., L.L.B.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

చెస్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కోవూరు : గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో శుక్రవారం జెఎన్‌టియు అనంతపురంకు చెందిన అనుబంధ కళాశాలల చెస్ ఎంపికల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి దాదాపు 100 జట్లు పాల్గొన్నాయి. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఎన్‌టియు -ఎ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ టి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ చెస్ క్రీడ రాజులు, చక్రవర్తులు ఆడే ప్రతిష్టాత్మకమైన క్రీడగా 15వ శతాబ్దం నుండి భారతదేశంలో ప్రముఖ స్థానం సంపాదించిందని తెలిపారు. మరొక విశిష్ట అతిథి ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి వై.సుమన్ మాట్లాడుతూ భారతీయ చెస్ క్రీడాకారులలో డి.గుకేష్, ప్రజ్ఞానంద, కోనేరు హంపి వంటి ఆటగాళ్లు ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి వై.విజయ శంకర్ రెడ్డి, అడ్మిషన్ డీన్ డాక్టర్ టి.ఎన్.వి.ఎల్.ఎన్. కుమార్, విభాగాధిపతి పి.ఉమాసాయికృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ పి.అశోక్‌కుమార్, సహాయ పి.డి. అనిల్ కుమార్, ఇతర విభాగాధిపతులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన బాలిక పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేయిస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు నెల్లూరుపాలెం ఎస్‌టి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలోని ఉపాధ్యాయురాలు ఆహ్వానం మేరకు విచ్చేసి ఆ గిరిజన కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారి నవ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి చిన్నారి చేత కేక్‌ను కట్ చేయించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ చిన్నారి తల్లిదండ్రులు ఆ కాలనీవాసులు వారి సంతోషాన్ని వ్యక్తపరుస్తూ చల్లని చూపు ఆశీర్వాదం తమ బిడ్డ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే అంగన్‌వాడీ టీచర్ గర్భిణులు కూర్చునేందుకు సిట్టింగ్ బల్లలను అవసరమని తెలియజేయగా త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు.

పురపాలక పరిపాలనశాఖ - ఆత్మకూరు పురపాలక సంఘము
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.337/A1/2019 **తేది: 28-11-2025**

బహిరంగ వేలం మరియు టెండరు ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆత్మకూరు పురపాలక సంఘమునకు చెందిన పురపాలక సంఘ షాపులు రూముల లీజుకు ఇచ్చుటకు తేది: 06-12-2025 న ఉదయం 11.00 గంటలకు పురపాలక సంఘము నందు బహిరంగ వేలం మరియు టెండరు నిర్వహించబడును. సాల్వేన్సీ, ధరావత్తు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పని చేయు వేళల యందు రెవిన్యూ విభాగం నందు సంప్రదించవలెను.

1. కూరగాయల మార్కెట్టు షాపు రూము నెంబరు	: 21, 22, 31, 32
2. చికెన్/మటన్ మార్కెట్టు షాపు రూము నెంబర్లు	: 41, 44 నుండి 49, 52 నుండి 57, 60 నుండి 76, 78 నుండి 80.
3. మత్స్య మార్కెట్టు షాపు రూములు నెంబర్లు	: 1 నుండి 14.
4. శ్రీ YSR మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపు రూము నెంబర్లు	: 3 నుండి 13, 19 నుండి 35 మరియు 39

ముఖ్యగమనిక : 1. వేలం జరుగు తేదిన ప్రభుత్వము వారు అనివార్య కారణముల వలన శెలవు దినముగా ప్రకటించినచో మరుసటి కార్యాలయము పనిచేయు దినమున బహిరంగ వేలం నిర్వహించబడును.
2. వేలంలను పాక్షికముగా గానీ పూర్తిగా గానీ వాయిదా వేయుటకు కమిషనరు గారికి / కౌన్సిల్ వారికి అధికారము కలదు.

సం/- **కమీషనరు, ఆత్మకూరు పురపాలక సంఘం**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.